ఈనాడు తమిళనాడు
మంగళవారం ఆగస్టు 4, 2020

# స్పోర్ట్స్ సైన్సెస్ అభివృద్ధి కోసం 'ఎస్ఆర్ఐహెచ్ఈఆర్' ఒప్పందం

**వడపళని, న్యూస్‌టుడే:** అకడమిక్ విద్యలో స్పోర్ట్స్ సైన్సెస్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు 'శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్)లోని 'సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్' విభాగం ఒప్పందాన్ని కుదుర్చుకొంది. పాటియాలలోని 'నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్' సంస్థతో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు విద్యా సంస్థ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. యూజీసీ నిబంధనల మేరకు ఆరు నెలల సర్టిఫికెట్ కోర్సును ఆన్‌లైన్ విధానంతో నిర్వహిస్తామని ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఆన్‌లైన్‌లో ప్రవేశాలను ప్రారంభించారు. మాస్టర్స్ ఇన్ ఫిజియోథెరపీ (ఆర్థో/స్పోర్ట్స్) అర్హత ఉన్న వారు స్పోర్ట్స్ ఫిజియోథెరపీ కోర్సులో చేరేందుకు అర్హులు. ఫిజియోథెరపీలో బ్యాచిలర్ డిగ్రీ ఉన్న వారయితే మూడేళ్ల అనుభవం కలిగి ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫుడ్ అండ్ న్యూట్రిషన్, అప్లైడ్ న్యూట్రిషన్, పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్, క్లినికల్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ వంటి వాటిల్లో మాస్టర్ డిగ్రీ కలిగిన వారు స్పోర్ట్స్ న్యూట్రిషన్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. బ్యాచిలర్ డిగ్రీలున్న వారయితే గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో మూడేళ్ల అనుభవం కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు. nsnis.org, sriramachandra.edu.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు, కోర్సుల వివరాలు ఈ నెల 10వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అర్హత కలిగిన వారికి ఈ నెల 16వ తేదీన ఆన్‌లైన్‌లో పరీక్షలుంటాయని, కోర్సు ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని సీఎస్ఎస్ విభాగ డైరెక్టర్, ఆచార్యులు ఎస్. ఆరుముగం పేర్కొన్నారు.